సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
గురువారం | 04 ఏప్రిల్ 2024 పేజీలు 8

# జిల్లా కాంగ్రెస్‌లో టికెట్ల లొల్లి



- సీనియర్లను కాదని కొత్త వారికి ఎలా ఇస్తారని ప్రశ్నలు
- డీసీసీ అధ్యక్షుడితో గొడవ

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** జిల్లా కాంగ్రెస్ పార్టీలో టికెట్ల లొల్లి తారస్థాయికి చేరింది. గత కొన్నేళ్లుగా పార్టీని నమ్ముకొని పార్టీ అభివృద్ధి కోసం సొంత ఖర్చులు పెట్టుకున్న వారిని కాదని కొత్తగా వచ్చిన వారికి సీట్లు ఎలా ఇస్తారంటూ సీనియర్లు ప్రశ్నిస్తున్నారు. బుధవారం నగరంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. కోడుమూరు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మురళీని పరిచయం చేసే కార్యక్రమం జరిగింది. అయితే ఈ సమావేశంలో మిగతా 2లో

- భ్రామరీకి వాయనం సమర్పించేందుకని.. రోజుల తరబడి సాగుతున్న కన్నడీగులు
- మండుటెండలను లెక్క చేయని కన్నడ భక్తులు

### ఆడపడుచు కోసం...

# వందలాది కిలోమీటర్ల పాదయాత్ర



కైలాస ద్వారం వద్ద కొబ్బరికాయలు సమర్పిస్తున్న దృశ్యం




కర్రల సాయంతో నడుస్తున్న కన్నడ భక్తుడు

**శ్రీశైలం, మేజర్‌న్యూస్:** భ్రమరాంబ దేవిని కన్నడిగులు ఇంటి ఆడపడుచుగా కొలుస్తారు. ఉగాది మహోత్సవాల కల్లా శ్రీశైలానికి చేరుకుంటారు. వందలాది కిలోమీటర్లు నడిచి ఆమె సన్నిధికి చేరుకోని పుట్టింటి సారె (పసుపు, కుంకుమ, గాజులు, వస్త్రాలు, పడి బియ్యం) సమర్పిస్తారు. కొన్ని వందల ఏళ్లుగా ఈ ఆచారం సాగుతోందని పండితులు చెబుతున్నారు. ఈ నెల 6 నుంచి శ్రీశైలంలో ఉగాది ఉత్సవాలు ప్రారంభం కానుండడంతో వేలాదిగా కన్నడి గులు పాదయాత్రగా శ్రీశైలం వస్తున్నారు. ఎండలను సైతం లెక్క చేయకుండా నల్లమల అటవీ మార్గాన్ని దాటుకుంటూ సాగుతున్నారు.

**శ్రీశైలంతో కన్నడీగులకు అనుబంధం**

భ్రమరాంబ కన్నడిగురాలు. పరమేశ్వరుడిని వరించాలని తలంచుతుంది. దీంతో శివుడు ఓ భ్రమరమును (తుమ్మెదను) చూపించి అది నిలిచిన చోటుకు వస్తే తానే వరిస్తానని స్వప్నంలో మిగతా 2లో



నల్లమల అడవుల గుండా పాదయాత్రగా వస్తున్న కన్నడీగులు

### వైకాపాలో

# ముసలం మొదలైంది...



- చాపకింద నీరులా వర్గ విబేధాలు
- మండల నాయకత్వమే ప్రధాన అజెండా

**దేవనకొండ, మేజర్‌న్యూస్ :** రానున్న అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్రంలో 175 అసెంబ్లీ సీట్లను కైవసం చేససుకోవాలనే సంకల్పంతో వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డి తమ అభ్యర్థులకు దిశా నిర్దేశం చేస్తూ ముందుకెళుతున్నారు. అయితే ఆలూరు నియోజకవర్గంలోని దేవనకొండ మండలంలో మాత్రం వైకాపా నాయకుల మధ్య అప్పుడే ముసలం మొద లైనట్లు స్పష్టంగా కనిపిస్తోంది. అభ్యర్థిని ప్రకటించిన సమయంలో ఉన్న ఐకమత్యం నేడు కనిపించడంలేదు. మండలంలో జరుగుతున్న కార్యక్రమాలను సైతం మండల కన్వీనర్‌కు తెలియకుండానే ఇరు వర్గాల నాయకులు తమ వర్గాలతో రాజకీయాలు చేయడం కొసమెరుపు. ఇందుకు ప్రధాన కారణం మండలంలోని ఓ వర్గానికి చెందిన నాయకులు మండల నాయకత్వమే తమ ప్రధాన అజెండాగా వర్గ రాజకీయాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే పలు మార్లు వారి సమక్షంలో తమ వర్గానికి చెందిన వారితో రహస్య సమావేశాలు ఏర్పాటు చేసుకొని ఎత్తుకు పై ఎత్తులు చేస్తున్నట్లు సమాచారం. ఈ విషయాన్ని గ్రహించిన అభ్యర్థి మండలంలో వర్గాలుగా ఉండకూడదని పార్టీని నమ్ముకొని కష్టపడిన వారికే ప్రాధాన్యం మిగతా 2లో

### పోలింగ్ విధులపై

# పూర్తి స్పష్టత ఉండాలి..!

- ఎన్నికల కమీషన్ ఆదేశాలు తప్పకుండా పాటించాలి
- కర్నూలు జిల్లా కలెక్టర్ డా.జి.సృజన

**ఎమ్మిగనూరుటౌన్, మేజర్‌న్యూస్ :** సర్వత్రిక ఎన్నికల సందర్భంగా ఎన్నికల సంఘం ఎప్పటికప్పుడు జారీ చేసే ఆదేశాలు, నియమాలు నిబంధనలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాతశాలను జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా.జి.సృజన సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం ఎమ్మిగనూరు పట్టణంలోని బాబు ఫంక్షన్ హాలులో ఎమ్మిగనూరు నియోజకవర్గానికి సంబంధించి సాధారణ ఎన్నికలు-2024 నిర్వహణ పై బూత్ లెవెల్ స్థాయి అధికారులకు, సెక్టోరల్ మిగతా 2లో



మాట్లాడుతున్న కలెక్టర్ సృజన



రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమైన జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు

### పెండింగ్‌లో ఉన్న

# దరఖాస్తులను పరిష్కరిస్తాం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రక్రియకు సంబంధించి ఈనెల 4వ తేదీన ఈవీఎంల మొదటి రాండమైజేషన్ నిర్వహిస్తామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు రాజకీయ పార్టీ ప్రతినిధులతో అన్నారు. బుధవారం కలెక్టర్ చాంబర్‌లో ఎన్నికల నిర్వహణ, మిగతా 2లో

# రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే విజయం

**రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడమే మన అందరి లక్ష్యం**
**నంద్యాల డి సి సి అధ్యక్షుడు జెంగిటి .లక్ష్మి నరసింహ యాదవ్ ,**



**నంద్యాల టౌన్,మేజర్‌న్యూస్ :** రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే విజయం అని నంద్యాల డిసిసి అధ్యక్షుడు లక్ష్మి నరసింహ యాదవ్ పేర్కొన్నారు. బుధవారం నంద్యాల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో నంద్యాల నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల పార్లమెంట్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు లక్ష్మి నరసింహ యాదవ్ గారు హాజర య్యారు. ఈ సందర్భంగా లక్ష్మి నరసింహా యాదవ్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కొరకు మనమందరం కలిసి కట్టుగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. కేంద్రంలో కాం గ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడమే మన అందరి లక్ష్యం అన్నారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేయడమే మన సం కల్పం అన్నారు. రాష్ట్రంలో ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి మహిళ మహాలక్ష్మి,రైతు నేస్తం, యువ వికాసం,రైతు న్యాయం, ఉచిత విద్య,ప్రత్యేక హోదా,ఉపాధి హామీ,ఇందిరమ్మ ఇళ్ల కాంగ్రెస్ చేయూతకాంగ్రెస్ పార్టీ 9గ్యారంటీలను విడుదల చేశార న్నారు.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళ సేవాదళ్ అధ్యక్షురాలిగా నియ మితులైన జయలక్ష్మిని శాలువాతో జిల్లా అధ్యక్షులు లక్ష్మి నరసిం హ యాదవ్ సత్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సేవాదళ్ మహిళ విభాగాన్ని మరింత అభివృద్ధి చేయాల ని రాష్ట్రంలో మరియు జిల్లాలో పార్టీ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దాసరి చింతాలయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతల మోహన్ రావు, రాష్ట్ర అధికార ప్రతినిధి ఊకొట్టూ వాసు, జిల్లా ఉపాధ్యక్షులు ఉన్నిగోర్లా జనార్దన్ , హుస్సేన్ బాషా, రహ్మాన్ , జిల్లా ప్రధాన కార్యదర్శి ( ఆర్గనైజేషన్ ) %డ% డోన్ నియోజకవర్గం సమన్వయ కర్త డాక్టర్ గార్లపాటి మద్దిలేటి స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎం ఎన్ సుబ్బు యాదవ్, గూటం బాల పుల్లయ్య, నంద్యాల నియోజకవర్గం కో ఆర్డినేషన్ సభ్యులు ఫరూఖ్, శ్రీశైలం నియోజకవర్గం సయ్యద్ ఆసర్ ఇస్మాయిల్ , రియాజ్ బాషా, అహ్మద్ హుస్సేన్, బజ్జర రవి , సంజీవ కుమార్, మరియు మిగతా నాయకులు కార్యకర్తలు అభిమానుల పాల్గొన్నారు.

# వైసిపి ఇంటింటి ప్రచారం..



వ్యవసాయ కూలీలకు ఓట్లు అభ్యర్థిస్తున్న గంగుల అవంతికారెడ్డి

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల బిజేంద్రా రెడ్డిని గెలిపించాలని ఆయన సోద రి గంగుల అవంతికారెడ్డి కోరా రు.బుధవారం మండలంలోని డి. వనిపెంట, కొత్తపల్లె గ్రామాలలో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహి ంచారు.ఫ్యాన్ గుర్తుకు ఓటేసి తన సోదరున్ని అఖండ మెజారిటీ తో గెలిపించాలని ఓటర్లను కోరారు.కార్యక్రమంలో సర్పంచ్ బాలీశ్వరరెడ్డి,ఎంపీపీ రామిశెట్టి వీరభద్రుడు,వైసిపి మం డల కన్వీనర్ కుమార్ రెడ్డి,రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి రమణ,జిల్లా సేవాదల్ అధ్యక్షుడు గణేష్‌రెడ్డి,వైసిపి నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రవి,తోడేండ్లపల్లె సర్పంచ్ గోవిందయ్య, సుబ్బయ్య,శ్రీధర్,వీరయ్య,చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కోడి లక్ష్మీదేవి మృతికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే బీసీ



**బనగానపల్లె ,మేజర్ న్యూస్:** బనగానపల్లె మండలం, క్రిష్ణగిరి గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు కోడి నాగరాజు సతీమ ణి శ్రీమతి కోడిలక్ష్మీదేవి(50) అనారోగ్యం తో మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ జనార్ధన్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి లక్ష్మీదేవి భౌతికకా యానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యుల కు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

# ముస్లింలకు ఇఫ్తార్ విందును ఇచ్చిన ఇంజేటి నాగిరెడ్డి



ఇఫ్తార్ విందులో పాల్గొన్న నాగిరెడ్డి

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీ పరిధి లోని చింతకుంట జామియా మసీదులో, ఆళ్లగడ్డ సద్దాం కాలనీ లలో బుధవారం పి. చింతకుంట గ్రామానికి చెందినస్వర్గీయ ఇంజేటి కృష్ణారెడ్డి కుమారుడు నాగిరెడ్డి ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఇచ్చా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులు అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. మా నాన్న స్వర్గీయ ఇంజేటి కృష్ణారెడ్డి ఉన్న ప్పటినుండి 10సంవత్సరాలు ముస్లిం సోద రులకు ఇఫ్తార్ విందును ఇచ్చారన్నారు. ఆయన తదనంతరం తాను కూడా ఆళ్లగడ్డ, చింతకుంట ముస్లిం సోదరులకు ఏదో ఒక రూపంలో సహాయ సహకారాలు అందించ డం జరిగిందన్నారు. గత సంవత్సరం వెయ్యి మంది ముస్లిం సోదరులకు రంజాన్ తోఫాను అందజేయడం జరిగిందన్నారు. ఈసారి కూడా మూడు వెయ్యి మంది ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం జరిగిందన్నారు.చంద్రమౌళీశ్వర్‌రెడ్డి మాట్లా డుతూ ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇవ్వడం మాకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ముస్లిం సోదరులకు స్థల వితరణ రూపం లోనూ, ఏదో విధంగా తాము సహాయ సహకారాలు అందించామన్నారు. అల్లా దీవెనలు అందరికీ ఉండాలని మనస్ఫూర్తి గా కోరుకుంటున్నామన్నారు. ముస్లిం నాయకులు బికారి సాహెబ్, పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# గడ్డివాము దగ్ధం.. లక్షకు పైగా ఆస్తి నష్టం

**పాములపాడు, మేజర్ న్యూస్ :** పాములపాడు మండల పరిధిలోని మద్దూరు మజార గ్రామ మైన పెంచికలపల్లి గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. అదే గ్రామానికి చెందిన శ్రీనివాసులు అనే రైతు చెందిన గడ్డివాము దగ్ధమైంది సంఘటన స్థలానికి ఫైర్ సిబ్బంది చేరుకొని మంటలను అదుపు చేశారు. సుమారు లక్షకు పైగా ఆస్తి నష్టం వాటిల్లిందని రైతు వాపోయాడు.

# మెట్లపై నుంచి పడి యువకుడు మృతి



మృతుడు పఠాన్ ఇమ్రాన్ ఖాన్

**కర్నూల్ క్రైమ్ మేజర్ న్యూస్ :**

నగరంలోని ఖాల్లా స్ట్రీట్‌కు చెందిన పటాన్ ఇమ్రాన్ ఖాన్ 25 సంవత్సరాలు అనే యువకుడు మెట్లపై నుంచి పడి మృతి చెందిన సంఘటన వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. వివరాలు ఈ విధంగా ఉన్నాయి.. ఖల్లా వీధిలో నివాసం ఉంటున్న పటాన్ ఇమ్రాన్ ఖాన్ అనే యువకుడు కుటుంబ సమస్యల కారణంగా తాగుడుకు బానిసై గత కొన్ని రోజులుగా ఇబ్బంది పడుతూ ఉండేవాడని, మంగళవారం తన ఇంటి వద్దనే ఉన్న మెట్లపై నుంచి కింద పడి గాయాలపాయాలయ్యాడు. వెంటనే స్థానికులు బంధువులు చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. తల్లి రజియా ఖాతున్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని వన్ టౌన్ పోలీసు తెలిపారు.

# అంగన్‌వాడీ కేంద్రాల పై సూపర్ వైజర్లు పర్యవేక్షించడంలో నిర్లక్ష్యం

**పత్తికొండ టౌన్, మేజర్ న్యూస్ :**

మండల పరిధిలోని అంగన్‌వాడి కేంద్రాలను పర్యవేక్షించడంలో సూపర్ వైజర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. మండలంలోని సెక్టార్‌లో 71 అంగన్‌వాడి సెంటర్లు ఉన్నాయి. రోజు వారిగా సూపర్‌వైజర్లు అంగన్‌వాడి కేంద్రాలను పరిశీలించి కేంద్రాల్లో పనిచేస్తున్న అంగన్‌వా డి వర్కర్లకు ఆయాలను పర్యవేక్షించి అంగన్‌వాడి సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలి, పిల్లలు బాగోగుల గురించి ఎప్పటికప్పుడు తెలుసుకొని పిల్లలకు, బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు పౌష్ఠికాహారం, గుడ్లు బాలామృతం ప్రభుత్వం అందించే వాటిని అంగన్‌వాడి సిబ్బంది సక్రమంగా పంపిణీ చేస్తున్నారా లేదా అని పర్యవేక్షించి రికార్డులను తనిఖీలు నిర్వహించాల్సిన బాధ్య త సూపర్ వైజర్లకు ఉందన్నారు. ఇవేమి పట్టించుకోని సూపర్ వైజర్లు అంగన్‌వాడి సెంటర్లవైపు కన్నెత్తి కూడ చూడడం లేదని, కార్యాలయానికే పరిమితమవుతున్నారని, విధుల పట్ల అలసత్వం వహిస్తున్నారని ప్రజ లు విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ విషయంపై సూపర్ వైజర్‌ను అడుగగా, అంగన్‌వాడి కేంద్రాలను తనిఖీలు నిర్వహిస్తూ, ఎప్పటి కప్పుడు పర్యవేక్షిస్తున్నామన్నారు.

**CHANGE OF NAME**

**I, ALLURI MALLESWARI** (Old Name) W/o **RAMESH UPPALAPATI**, R/0 H.No.1-3-20A, Parvathipuram, Jeenepalle, Sirivella (M), Nandyal Dist -518573, AP here by state that I have changed my name **ALLURI MALLESWARI** (Old Name)TO **ALLURI NAGA MALLESWARI** (New Name) and known as **ALLURI NAGA MALLESWARI**

# నల్లమలలో లారీ బోల్తా – తప్పిన ప్రమాదం

**మహానంది, మేజర్‌న్యూస్ :**

మండల పరిధిలోని నంద్యాల – గిద్దలూరు రహదారిలో లారీ బోల్తా పడిన సంఘటన చోటు చేసుకుంది. బుధవారం నంద్యాల వైపు నుంచి గిద్దలూరు వైపు మిరపకాయల లోడ్‌తో వెళ్తున్న లారీ ప్రమాదవశాత్తు బోల్తా పడినట్లు హైవే పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్, క్లీనర్ స్వల్ప గాయాలతో బయట పడ్డారని, పెను ప్రమాదం తప్పినట్లు వారు తెలిపారు.



# పింఛన్‌దారుల అగచాట్లు

**– సాయంకాలం వరకు వేచి ఉన్న వృద్ధులు**

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** ప్రతి నెల 1వ తారీకునే వివిధ రకాల పింఛన్లు పంపిణీ చేయాల్ది ఉండగా ఈ నెల మాత్రం పింఛన్‌దారులు అగచాట్లు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. 3వ తారీకు నుండి పింఛన్లు అందించడం జరుగుతుందని అధికారులు ప్రకటించడంతో ఉదయం నుండే కోవెలకుంట్ల పట్టణంలోని అన్ని సచివాలయాల వద్ద వృద్ధులు, వికలాంగులు పింఛనదారులం దరూ సచివాలయం వద్ద ఎండలోనే వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొనింది. అయితే బ్యాంకులో అమౌంట్ రాలేదని వస్తే ఇస్తామంటూ సచివాలయ సిబ్బంది చెబుతుండడంతో పింఛన్‌దారు లందరూ ఆయా సచివాలయాల వద్దనే సాయంకాలం వరకు ఉండాల్సిన పరిస్థితి నెలకొనింది. ఎట్టకేలకు సాయంత్రం 5 నుండి పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు కోవెలకుంట్ల ఎంపీడీవో సయ్యద్ ఉన్నిసా తెలిపారు. సాయంత్రం 5 నుండి పింఛన్‌దారులకు మండలంలోని అన్ని సచివాలయాలలో 45% మేరకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. మిగతా పింఛన్లను కూడా రేపటి నుండి అందించడం జరుగుతుందని ఎంపీడీవో తెలిపారు.

# తెలుగుదేశం పార్టీకి రాజీనామ చేస్తున్నా – అహ్మద్ హుశేన్

**– త్వరలో వైసిపిలోకి వెళ్తా**
**– 35 ఏళ్లుగా పార్టీకోసం పనిచేసినా దక్కదని గౌరవం**



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర మాజి హజ్‌కమిటి చైర్మన్ అహ్మద్‌హుశేన్

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు రాష్ట్ర హజ్‌కమిటి మాజి చైర్మన్ అహ్మద్ హుశేన్ ప్రకటించారు. అందుకు సంబంధించిన లేఖలను పార్టీ అధిష్టానానికి పంపించడం జరిగిందన్నారు. బుధవారం నంద్యాల టర్నింగ్‌లోని అహ్మద్ హుశేన్ స్వగృహంలో పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అహ్మద్ హుశేన్ మాట్లాడుతూ తల్లిలాంటి తెలుగుదేశం పార్టీలో దాదాపు 35 ఏళ్లుగా ఏకదాటిగా కొనసాగి పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని, పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశానని, అయితే పార్టీకి రాజీనామ చే సేపరిస్థితి రావడం బాధాకరమని అన్నారు. పార్టీలో ఎన్నో ఏళ్లుగా పనిచేసి చంద్రబాబుతో ఎంతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని అన్నారు. నియోజకవర్గ నాయకులతో పొత్తు కుదరక తనను పార్టీకి , పార్టీ కార్యక్రమాలకు దూరం పెట్టి మానసికంగా క్షోభ పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏళ్లు తరబడి పార్టీలో కొనసాగినా పార్టీ కార్యక్రమాల్లో ఎన్నో అవమానాలను ఎదుర్కొవాల్సి వచ్చిందని, తనకు విలువలేని పార్టీలో తాను ఉండడలేక తప్పనిస్థితిలో తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేస్తున్నానని బాధను వ్యక్తం చేశారు. దానికి సంబంధించిన లేఖలను పార్టీ అధిష్టానానికి పంపించడం జరిగిందన్నారు. త్వరలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరుతానని పార్టీ గెలుపే ధ్యేయంగా ముందుకు సాగుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు మోమిన్ ముస్తఫా, ఇస్మాయిల్ జబివుల్లా, అహ్మద్ హుశేన్ అనుచరులు తదితరులు పాల్గొన్నారు.

# అందరం కలిసి చంద్రబాబును ముఖ్యమంత్రిగా గెలిపించుకుందాం

**వైసీపీని వీడి టీడీపీ తీర్థం పుచ్చుకున్న వైసీపీ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్**



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే బీసీ

**బనగానపల్లె,మేజర్ న్యూస్:** బనగానపల్లె పట్టణ కరెంటు ఆఫీస్ ఏరియా మరియు బనగానపల్లె మండల యనకండ్ల గ్రామం నుంచి భారీగా టీడీపీలోకి చేరిన వైసీపీకి చెందిన వైసీపీ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ సాదుల శివశంకర్ రెడ్డి మరియు నాయకులు కీలక నేతలు, కార్యకర్తలు కంకర రామచంద్రారెడ్డి, వెంగల్ రెడ్డి, ఎర్ర పాపన్న గారి రాజు యాదవ్, పొట్టన్న గారి రాముడు యాదవ్, బెనకం జయన్న యాదవ్, సానం రాజు యాదవ్, బోయ శ్రీనివాసులు,వడ్డేభాను,వాలంటీర్‌భూపాల్, బండి వంశి, కాకనూరు విజయ్, జానకి రాముడు, సత్యం, రామ్మోహన్,గౌండసుబ్బా, గడ్డగాల బాలు, తదితర 35 కుటుంబాలు బనగానపల్లె తెలుగుదేశం పార్టీలో జరిగిన చేరికల కార్యక్రమంలొ వైసీపీ ని వీడి టీడీపీలో చేరారు తదితర వారికి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా టీడీపీ లో చేరిన నాయకులు మాట్లాడుతూ బనగానపల్లె నియోజకవర్గం అభివృద్ధి చెందాలి అంటే అది ఒక్క బీసీ జనార్దన్ రెడ్డి గారితోనే సాధ్యమని అందుకనే వైసీపీని వీడి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి సమక్షంలో టీడీపీలోల చేరటం జరిగింది అని తెలిపారు. 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడుని, బనగానపల్లె శాషణ సభ్యులుగా బీసీ జనార్దన్ రెడ్డిని గెలిపించుకోవడమే తమ ధ్యేయంమని ప్రకటించారు. ఈ సందర్భంగా బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుతోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలొ అటు సంక్షేమం ఇటు అభివృద్ధి సాధ్యమని, మనం అందరం కలిసికట్టుగా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకుందాం అని పిలుపునిచ్చారు. అంతేకాకుండా పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి ఏ కష్టం వచ్చిన అండగా ఉంటామని, ప్రతి ఒక్కరికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు.

# నైతిక విలువలు కోల్పోయి ఇష్టానుసారంగా మాట్లాడటం సబబుకాదు..

**డోన్, మేజర్‌న్యూస్‌:** నైతిక విలువలు కోల్పోయి, నోటికొచ్చినట్లు, ఇష్టానుసారంగా మాట్లాడటం సబబుకాదని జాతీయ బీసి సంక్షేమ సంఘం, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వై.నాగేశ్వరరావు యాదవ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ టి.ఈ.కేశన్నగౌడ్, ప్యాపిలి మాజీ ఎంపిపి తొప్పెల శ్రీనివాసులు, డోన్ మండల టిడిపి అధ్యక్షుడు సలీంద్ర శ్రీనివాసులుయాదవ్‌లు సూచించారు. బుధవారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి విజయానికి ప్రతి ఒక్కరం



సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

కలిసి శ్రమించాలే గాని, కార్యకర్తల మనోభావాలు దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేయడం, టిడిపి మనుగడకే ముప్పు వాటిల్లితుందన్నారు. గత కొన్ని రోజులుగా టిడిపిలోని ఒక వర్గాన్ని కించపరిచే విధంగా టిడిపికే చెందిన కొందరు నాయకులు నోటికొచ్చినట్లు మాట్లాడటం మంచిదికాదన్నారు. ఎన్నికల సమయం సమీపిస్తున్న తరుణంలో కొందరు పనిగట్టుకొని కార్యకర్తలలోని మనోధైర్యానని దెబ్బతీసేలా వారు ఉద్వేగపడేలా చేయడం సరైనదికాదన్నారు. కావున టిడిపి అభ్యర్థి గెలుపుకు సమిష్టిగా కృషి చేస్తే విజయం సాధించవచ్చని, ఏవైనా సమస్యలు ఉంటే టిడిపి అధిష్టానం దృష్టికి తీసుకెళ్ళి సమస్యను పరిష్కరించుకుందామన్నారు. ఈ సమావేశంలో టిడిపి, జనసేన, బీజేపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధిక మెజార్టీతో టిడిపి జెండా ఎగురవేద్దాం..కోట్ల నివేదితరెడ్డి

**డోన్, మేజర్‌న్యూస్‌:** డోన్ నియోజకవర్గంలో అధిక మెజార్టీతో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేద్దామని డోన్ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి కుమార్తె కోట్ల నివేదితరెడ్డి ప్రజలకు వివరించారు. బుధవారం పట్టణంలోని 30 వార్డు ఇందిరానగర్‌లో బాబుష్యూరిటీ..భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కోట్ల నివేదితరెడ్డి వార్డులోని ఇంటింటికి తిరుగుతూ టిడిపి సూపర్‌సిక్స్ పథకాల గురించి ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోట్రికె ఫణిరాజు,నంద్యాల జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి విజయభట్టు,కె.యి శ్యాం,మైనార్టీ నాయకులు రఫి,ప్రజా వైద్యశాల మల్లికార్జున,మఠ్రిమణి,బాష్యం శ్రీధర్,ఎల్లాగౌడ్, బైసానిరాజు, భాస్కర్‌నాయుడు,వెంకట సుబ్బయ్య,రామాంజనేయులు, దస్తగిరి,వెంకట రంగారెడ్డి,టిడిపి, జనసేన, బీజేపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



30వ వార్డులో ప్రచారంలో పాల్గొన్న కోట్ల నివేదితరెడ్డి, నాయకులు

# భవిష్యత్తులో డోన్ అభివృద్ధిని అడ్డుకోవడం ఎవ్వరితో సాధ్యంకాదు



3వ వార్డులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వైకాపా నాయకులు

**డోన్, మేజర్‌న్యూస్‌:** రాబోయే రోజులలో డోన్ నియోజకవర్గ అభివృద్ధిని అడ్డుకోవడం ఎవ్వరితో సాధ్యంకాదని, అభివృద్ధి ప్రధాత మంత్రి బుగ్గనను గెలిపించుకునేందుకు ప్రజలు సైతం సిద్దంగా ఉన్నారని డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, వైస్ చైర్మన్ జాకీర్, నంద్యాల జిల్లా బీసిసెల్ అధ్యక్షులు పోస్టు ప్రసాద్‌లు అన్నారు. బుధవారం పట్టణంలోని 3వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ, స్థానికంగా ఉన్న ప్రజలతో ఇంకేమైనా సమస్యలు ఉన్నాయా అంటూ ఆప్యాయంగా పలకరిస్తూ, మంత్రి బుగ్గను గెలిపించడానికి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని ప్రజలను వారు విజ్ఞప్తి చేశారు. కౌన్సిలర్ ఆర్ట్ రమణ, వెంకటరాముడు, సుంకన్న, కుమ్మరి రాజు, స్థానిక వైకాపా నాయకులు, పాల్గొన్నారు.

# డోన్‌కు కోట్ల కుటుంబం రావడం శుభపరిణామం

**వెంకటాపురం సీనియర్ టిడిపి నాయకుడు మనోహర్‌రెడ్డి**

**డోన్, మేజర్‌న్యూస్‌:** డోన్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి రావడం శుభపరిణామమని వెంకటాపురం గ్రామ టిడిపి సీనియర్ నాయకులు మనోహర్‌రెడ్డి అన్నారు. మనోహర్‌రెడ్డి ఆహ్వానం మేరకు బుధవారం పట్టణంలోని ఆయన ఇంటికి కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి వెళ్ళారు. ఈ సందర్భంగా కోట్ల రాకతో బాణసంచా పేల్చి ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ డోన్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి గతంలో మా పాలనలోనే చేశామని, ఆనాడు చేసిన అభివృద్ధి పనులకే పైపై మెరుగులు దిద్ది అభివృద్ధి చేశామంటూ, కొన్ని వేల కోట్లు అభివృద్ధి ముసుగులో వారి జేబులలోకి వేసుకున్నారన్నారు. అలాగే టిడిపి నాయకులు మాట్లాడుతూ డోన్ నియోజకవర్గానికి మీరు రావడం ప్రజలు చేసుకున్న పుణ్యమని, రాబోయే ఎన్నికలలో అధిక మెజార్టీతో గెలిపించుకోవడానికి తమ శాయశక్తులా కృషి చేస్తామని టిడిపి నాయకులు పేర్కొన్నారు. ఆయన వెంట టిడిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



మాట్లాడుతున్న కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి

# తారాపురం గ్రామంలో దాహం.. దాహం..

**- వారం రోజులైనా తాగునీరు నోచుకోని గ్రామస్తులు..**

**- వ్యవసాయ బోర్లు గ్రామస్తులకు దిక్కు - ఓట్లు కావాలి కాని మాకు మంచి నీళ్లు ఇవ్వారా**

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల పరిధిలోని తారాపురం గ్రామంలో వారం రోజుల పైగా కావస్తున్నా తమకు మంచి నీళ్లు దొరకని పరిస్థితి ఏర్పడిందని మంచి నీరు కావాలంటే గ్రామానికి సమీపంలో ఉన్న వ్యవసాయ బోర్ల వద్దకు పిల్ల పాపలతో బిందెలతో నీళ్లు తెచ్చుకొని తమ గొంతులను తడుపుకుంటున్నామని గ్రామస్తులు వాపోతున్నారు.తమ గ్రామం పెసలబండా రక్షిత మంచినీటి పథకం కింద చేర్చినప్పటికి తమ గ్రామానికి తాగునీటి సమస్య తీరడం లేదని, ఊరు ప్రజలకు సక్రమంగా తాగునీరు సరఫరా కాకపోవడంతో తాము అనేక ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని వారు ఆవే దన వ్యక్తం చేశారు. అధేవిధంగా ఎన్నికల సమయం వచ్చినప్పుడు మాత్రమే తమను ఓట్లు వేయమని అడుగుతారు తప్పా మిగతా రోజుల్లో తాగునీటి సమస్య మాత్రం తీర్చలేక పోతు న్నారని తెలిపారు.ఇప్పటికైనా ప్రజాప్రతి నిధులు అధికారులు స్పందించి మాగ్రామానికి మంచినీటి సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# శిలాఫలకం ధ్వంసం చేయడం అనాగరిక చర్య





**క్రిష్ణగిరి,మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని ఎస్.హెచ్.ఎర్రగుడి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన రైతు బరోసా కేంద్రం దగ్గర శిలాఫలకాన్ని ధ్వంసం చేయడం పట్ల ఇది అనాగరిక చర్యగా క్రిష్ణగిరి ఎంపిపి డాక్టర్ కంగాటి వెంకట రామిరెడ్డి పేర్కొన్నారు.మంగళవారం రాత్రి కొందరు గుర్తు తెలియని దుండగులు శిలాఫలకాన్ని ధ్వంసం చేసిన విషయాన్ని తెలుసుకొని ఆయన బుధవారం గ్రామానికి వచ్చి పరిశీలించా రు.అభివృద్ధిలో పోటీ పడాలే కాని ఇలా శిలాఫలకాన్ని ధ్వంసం చేయడం మంచి పద్దతి కాదని ఆయన అన్నారు.ప్రభుత్వ ఆస్తులు ధ్వంసానికి పాల్పడిన వారి పై పోలీసులు కఠినచర్యలు తీసుకోవాల్సిందిగా ఎంపిపి కోరారు.

# ఎమ్మెల్యేగా కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డిని గెలిపించుకుందాం..



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కోట్ల రాఘవేంద్రరెడ్డి, నాయకులు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** డోన్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకునేందుకు ప్రజలందరూ సిద్దంగా ఉండాలని కోట్ల రాఘవేంద్రారెడ్డి అన్నారు. బుధవారం ప్యాపిలి పట్టణంలోని 17వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులోని ఇంటింటికి తిరుగుతూ కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డిని గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఖాజాపీరా, గడ్డం అంకిరెడ్డి, ఘణమద్దయ్య, వెంకటేష్, రమేష్, రామకృష్ణ, బాలకృష్ణ, సీబిల్లి రాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రంజాన్ మాసం సందర్భంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు



**మిద్దూరు, మేజర్‌న్యూస్ :** మిద్దూరు మండల కేంద్రంలోని జామియా మసీదులో ముస్లీం మత పెద్దలకు ముస్లీం సోదరులకు రంజాన్ మాసం సందర్భంగా బుధవారం నాడు ఇఫ్తార్ విందును కీర్తిశేషులు తువ్వా వెంకటరమణారెడ్డి జ్ఞాపకార్థంగా వారి కుమారుడు జామియా మసీదులో రోజా పేరుతో కఠోర ఉపవాసం చేసే ముస్లీం సోదరులకు దీక్ష విరమించడం కోసం ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశాడు. ఈ సందర్భంగా వారి కుమారుడు మాట్లాడుతూ అన్ని మతాలలో కూడా ఉపవాస దీక్షలు ఉంటాయని కాని ముస్లీంలు రంజాన్ మాసంలో జరిగే ఉపవాస దీక్షను అతి పవిత్రమైనది అని అన్నారు. దీక్ష విరమించే సమయంలో ఇఫ్తార్ విందు ఇవ్వడం ముస్లీం సోదరుల ఐక్యతకు నిదర్శనం అన్నారు. మహ్మద్ ప్రవక్త చెప్పిన నియమాలలో పేదలకు అన్నదానం చేయడం, ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం, జీవితకాలంలో ఒక్కసారైనా మక్కాను సందర్శించాలని మన హిందువులకు తిరుపతి ఎలాగో ముస్లీంలకు మక్కా పవిత్రమైన పుణ్యక్షేత్రం అని ఆయన కొనియాడారు. ముస్లీం సోదరులతో పాటు సమాజంలో అన్ని వర్గాల వారికి మేలు జరగాలని తువ్వా రామనాగేశ్వరరెడ్డి ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ తువ్వా లోకేశ్వరరెడ్డి, ముస్లీం మత పెద్దలు మొల్ల షాలీమియా, మొల్ల షరీఫ్, అబ్దుల్లా, సలాం, మౌలా, జాకీర్‌బాషా, తదితర ముస్లీంలు ఇఫ్థార్ విందులో పాల్గొన్నారు.

# పది మంది వాలంటీర్లు రాజీనామా

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్‌:**

మండల పరిధిలోని బోయినపల్లె గ్రామానికి చెందిన గ్రామ వాలంటీర్లు పది మంది బుధవారం తమ రాజీనామాల పత్రాలను ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ శివలింగప్పకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు అవ్వాతాతలకు పింఛన్లు ఇవ్వకుండా అడ్డుకోవడం తమకు మనస్థాపానికి గురిచేసిందని, మమ్మల్ని ఏ సేవలు, విధులు చేసుకోకుండా అడుగడుగునా ఇబ్బందులను గురిచేస్తున్నారని, అందుకే మేము రాజీనామా చేసి ఎన్నికల ప్రచారానికి మేముసైతం జగనన్న బాటలో నడుస్తామని, మరోసారి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా గెలిపించుకుంటామన్నారు.

# వైసీపీ పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి


గ్రామస్తులతో యువనాయకుడు కాటసాని శివ నరసింహారెడ్డి

**గడివేముల, మేజర్‌న్యూస్ :** వైసీపీ పార్టీ కార్యకర్తలు పార్టీ విజయానికి సైనికుల్లా పనిచేయాలని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి తనయుడు కాటసాని శివ నరసింహారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని గడివేముల, కొర్రపోలూరు, సోమాపురం గ్రామాలలో బుధవారం నాడు పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి కుమారుడు కాటసాని శివ నరసింహారెడ్డి ప్రచారం నిర్వహించారు. యువ నాయకుడు శివ నరసింహారెడ్డిని గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడుతూ వచ్చే నెల 13వ తేది జరిగే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో వైసీపీ పార్టీ పాణ్యం ఎమ్మెల్యే అభ్యర్థి కాటసాని రాంభూపాల్‌రెడ్డికి, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డికి రెండు ఓట్లను ఫ్యాను గుర్తుకు వేసి భారీ మెజార్టీ గెలిపించాలని ఇంటింటికి వెళ్ళి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు దస్తగిరిరెడ్డి, జడ్పీటీసీ సభ్యులు ఆర్.బి. చంద్రశేఖర్‌రెడ్డి, అధ్యక్షులు శివరాం రెడ్డి, గడివేముల వైస్ సర్పంచ్ బాలచెన్ని, ఎంపీటీసీ మహేశ్వరరెడ్డి, దేశం నాగేశ్వరరెడ్డి, సంజీవ రెడ్డి, నంద్యాల వెంకటేశ్వర్లు, కొర్రపోలూరు సర్పంచ్ మూలింటి మాలిక్‌బాష, మూలింటి మన్సూర్ భాష, వైసీపీ నాయకులూ శివానందరెడ్డి, కాలునాయక్, రఘు మాధవరెడ్డి, రవీంద్ర నాథ్‌రెడ్డి, కోఆప్షన్ నెంబర్ మేఘనాథ్‌రెడ్డి, పెసరవాయి ఎల్లారెడ్డి, మైనార్టీ నాయకుడు హోటల్ మా భాష, నబిరసూల్ తదితరులు గ్రామ ప్రజలు వైసీపీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి సీనియర్ క్యారమ్స్ పోటీలకు లిఖితరెడ్డి


లిఖితరెడ్డి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** ఈ నెల 6వతేదీ నుంచి 10వతేదీ వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రం గ్వాలియర్‌లో జరుగబోయే 51వ జాతీయ స్థాయి సీనియర్ క్యారమ్స్ పోటీలకు కర్నూలు జిల్లాకు చెందిన క్రీడాకారిణి వి.లిఖితరెడ్డి ఎంపికైనట్లు జిల్లా క్యారమ్స్ సంఘం ప్రధాన కార్యదర్శి చెన్నకేశవరాజు బుధవారం తెలిపారు. ఇటీవల గుంటూరులో జరిగి రాష్ట్ర జట్టు ఎంపిక పోటీల్లో అత్యుత్తమ క్రీడా నైపుణ్యాలు ప్రదర్శించి జాతీయ పోటీలకు ప్రాతినిధ్యం వహించే రాష్ట్ర చోటు దక్కించుకున్నట్లు తెలిపారు. లిఖితరెడ్డి ఇప్పటి వరకు ఏడుసార్లు జాతీయ స్థాయి పోటీలకు ప్రాతినిధ్యం వహించారు.

## టిడిపి అభ్యర్థి రాఘవేంద్రరెడ్డికే మీ ఓటు


ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న టీడీపీ నాయకులు

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** రాబోయే ఎన్నికల్లో మంత్రాలయం నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థిగా బరిలోకి దిగిన రాఘవేంద్రరెడ్డికే మీ ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని టిడిపి అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి సోదరుడు రామకృష్ణ రెడ్డి టిడిపి మండల కన్వీనర్‌బసలదొడ్డి ఈరన్నలు ఓటర్లును కోరారు. పెద్దకడుబూరు మండల పరిధిలోని తారాపురం గ్రామంలో వెలసిన శ్రీశ్రీ గిడ్డాంజినేయ స్వామి దేవాలయానికి చేరుకొని అక్కడ వారు శ్రీ శ్రీ గిడ్డాంజినేయస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చి అనంతరం టిడిపి ఎన్నికల ప్రచారానికి శ్రీ కారం చుట్టారు. అలాగే టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన 6 సంక్షేమ పథకాలుపై ప్రజలకు వివరిస్తూ ప్రతిఓటరుసైకిల్ గుర్తు కే ఓటు వేసి టిడిపి అభ్యర్థి రాఘవేంద్రరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో మండలనాయకులు మల్లికార్జున. మీసేవా అంజినయ్య. నరసప్ప. వన్నూరుసాబ్. తలారి అంజి. తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యం



**క్రిష్ణగిరి,మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సాధ్యమని,పత్తికొండ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కె.యి శ్యాంబాబు అన్నారు.మండల పరిధిలోని ఎస్.హెచ్. ఎర్రగుడి,మన్నెకుంట గ్రామాలలో బాబు ష్యూరిటీ..భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు.ఈ సందర్భంగా కె.యి శ్యాంబాబు మాట్లాడుతూ,తమ పార్టీ అధికారంలోకి వచ్చిన మరుక్షణమే బాబు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి ఆలంకొండ నబీ సాహెబ్,మండల అధ్యక్షులు కటారుకొండ మర్రిశ్రీరాములు,గ్రామ మాజీ సర్పంచ్ వై.సురేంద్రనాథ్‌రెడ్డి,నాయకులు జె.సుదర్శన్,సి.సుంకన్న ,అమకతాడు వీరభద్రుడు,చిట్యాల సర్పంచ్ ఈ.రాజేశ్వర్‌గౌడ్,నక్క నాగరాజు,బోయబొంతిరాళ్ల రఫి,యూ.గురుస్వామి,అడ్వకేటు ప్రపాద్,మరియు బీజేపీ,జనసేన నాయకులు పాల్గొన్నారు.

## భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి సమక్షంలో వైసీపీని వీడి తెదేపాలో చేరిక



**ఆళ్లగడ్డ ,మేజర్ న్యూస్ :** భూమా జగత్ విఖ్యాత రెడ్డి సమక్షంలో చాగలమరి మండలానికి మండలం డి.వనిపెంట గ్రామానికి చెందిన పలువురు బుధవారం టిడిపిలో చేరారు. ఆళ్లగడ్డ పట్టణంలోని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ నివాసంలో చాగలమరి మండలం డి.వనిపెంట గ్రామానికి చెందిన ఆకుల నరసింహులు ఆకుల రాయుడు,వస్త్ర నాయక్,చాకలి నరసింహుడు వారితోపాటు పది కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేయడం జరిగింది.వారిని పార్టీ కండువా కప్పి భూమా జగద్విఖ్యాతి రెడ్డి టిడిపిలోకి ఆహ్వానించారు.

# టిడిపి గెలుపును ఎవ్వరు ఆపలేరు..మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ

### గుడిపాడులో 30 కుటుంబాలు వైసిపిని వీడి టిడిపిలో చేరిక


కోట్ల సుజాతమ్మ ఆధ్వర్యంలో టిడిపిలో చేరిన వైకాపా కుటుంబాలు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** రాబోయే సార్వత్రిక ఎన్నికలలో డోన్ నియోజక వర్గంతోపాటు రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ గెలుపును ఎవ్వరు ఆపలేరని మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ అన్నారు. బుధవారం మండల పరిధిలోని గుడిపాడు, ఊటకొండ గ్రామాలలో మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలలోని ఇంటింటికి తిరుగుతూ టిడిపి అధిష్టానం ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు.

**కోట్ల సుజాతమ్మ సమక్షంలో 30 కుటుంబాలు చేరిక :** మండల పరిధిలోని గుడిపాడు గ్రామానికి చెందిన దాదాపు 30 కుటుంబాలు వైయస్ ఆర్ పార్టీని వీడి మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ సమక్షంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కురువ రాజు, కురువ శివశంకర్‌ల ఆధ్వర్యంలో చేరాయి. టిడిపిలో చేరిన వారిలో నాగరాజు, జి.వెంకటరాముడు, వెంకటరాముడు,పవన్,వంశీ,జానార్ధన్, చక్రపాణి, మల్లికార్జున, నవీన్, రాంబాబు, కిరణ్, మహేంద్ర తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వై.నాగేశ్వరరావుయాదవ్, సీనియర్ నాయకులు తొప్పెల శ్రీనివాసులు, ఆర్‌ఈ.రాఘవేంద్ర, ఆర్‌ఈ.నాగరాజు, రాజా నారాయణమూర్తి, మండల అధ్యక్షుడు గండికోట రామసుబ్బయ్య, నాయకులు గిరికుమార్‌యాదవ్, మెట్టుపల్లె సుదర్శన్, గుడిపాడు వెంకట్‌రెడ్డి, ఓబులేసు, కురువ రాజు, శంకర్, వెంకటరాముడు, రంగా రెడ్డి, ఘణమద్దయ్య, పోతుదొడ్డి పుల్లారెడ్డి, గొల్ల రామ్మోహన్‌యాదవ్, కోందడరామయ్యయాదవ్, అలేబాద్ పరమేష్, బీజేపి నాయకులు దామోదర్‌నాయుడు, వడ్డె మహారాజ్, కెసి.మద్దిలేటి, సందీప్, ఊటకొండ పాపయ్య, కేశవులు, ప్రసాద్, నారాయణ, ప్రతాప్, సిద్దురెడ్డి, బాలకృష్ణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జొహరాపురంలో ఎటు వెళ్లినా సమస్యలే: టీజీ భరత్


మాట్లాడుతున్న టీజీ భరత్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** జొహరాపురంలో ఏ వీధికి వెళ్లినా ప్రజలు సమస్యలే చెబుతున్నారని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. బుధవారం జొహరాపురంలో దర్గావీధి, సునిత స్కూల్ లైన్‌లో ఆయన టీజీ భరత్ భరోసా యాత్ర కార్యక్రమం చపట్టారు. ఇళ్లు, దుకాణాల వద్దకు వెళ్లి వృద్ధులు, మహిళలు, యువకులను కలిసి వచేచ ఎన్నికల్లో టీడీపీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. టీజీ భరత్ మాట్లాడుతూ వైసీపీ పాలనలో అర్హులకు పథకాలు అందడం లేదన్నారు. సాకులు చెబుతూ సంక్షేమ పథకాలను తీసేస్తున్నారని మండిపడ్డారు. సరైన నాయకుడు లేకపోతే ప్రజలకు ఇబ్బందులు తప్పవన్నారు. తనను వచ్చే ఎన్నికల్లో ఆశీర్వదించాలని కోరారు. ప్రచారానికి వచ్చే వైసీపీ నేతలను సమస్యలపై నిలదీయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మోహన్, వెంకటయ్య, మాధవస్వామి, తిమ్మోజీ, శ్రీనివాసగౌడ్, వెంకటేష్‌గౌడ్, ఎల్లగౌడ్, ప్రతాప్, శాంతన్న, నాగరాజు, భాస్కర్, కౌలుట్ల, తిమ్మప్ప, అబ్దుల్లా, శ్రీను, శాంతమ్మ, చిట్టెమ్మ, కుమార్, రఫిక్, ఆరీఫ్ పాల్గొన్నారు.

# జగనన్నను మరోసారి సిఎంను చేసుకుందాం..


### పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ


ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని మహిళలను కోరుతున్న ఎమ్మెల్యే, నాయకులు

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్:** వైయస్.జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామని పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ అన్నారు. బుధవారం మండల పరిధిలోని రత్నపల్లి, యాదరాల, పుల్లగుమ్మి గ్రామాలలో 3వ రోజు ఎన్నికల శంఖారావం పూరించారు. ఆయా గ్రామాలకు ఎమ్మెల్యే శ్రీదేవమ్మ చేరుకోగానే ప్రజలు పూలమాలలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ తనయుడు కంగాటి రామ్మోహన్‌రెడ్డి ఇంటింటికి వెళ్లి ఓటర్లను ఆకర్షించి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ సభను ఉద్దేశించి మాట్లాడుతూ మన పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే జగనన్న ముఖ్యమంత్రి కావాలని, పేదవాళ్ళ అభివృద్ధితో పాటు అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలంటే మే 13వ తేది జరిగే సార్వత్రిక ఎన్నికలలో ఫ్యాన్ గుర్తకు రెండు(ఎంపికి, ఎమ్మెల్యేకి) వేయాలని గ్రామస్తులకు, అవ్వతాతలకు, యువకులకు పిలుపునిచ్చారు. ప్రతి ఇంటికి వెళ్ళిన ఎమ్మెల్యే అక్కాచెల్లెమ్మలను, వృద్దులను ఆప్యాయంగా పలకరిస్తూ, అక్కున చేర్చుకున్నారు. పార్టీ శ్రేణులు రెట్టింపు ఉత్సాహంతో పాల్గొన్నారు. ఎమ్మెల్యేగా తనకు, ఎంపి అభ్యర్థి బీవై.రామయ్యకు ఒకటి మొత్తం రెండు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. టిడిపి కూటమీ నాయకుల కల్లబొల్లి మాటలతో, మోసపూరిగ హామీలతో వస్తే మోసపోవద్దన్నారు. వాలంటీర్లు పింఛన్లు, ఇతర సంక్షేమ పథకాలను లబ్దిదారుల ఇళ్ళవద్దకే తెచ్చి ఇస్తుంటే ఓర్వలేక చంద్రబాబునాయుడు కుట్రలు పన్ని అడ్డుకుంటున్న టిడిపి కూటమీ నాయకులను చిత్తుగా ఓడించి బుద్ది చెప్పాలన్నారు. ఆయా గ్రామాలలో నీటి సమస్య ఉందని, గ్రామ ప్రజలు తన దృష్టికి తీసుకొచ్చారు. ఎన్నికలు అయిన వెంటనే మన ప్రభుత్వం ఏర్పడిన నెలలోపే సమస్యలను పరిష్కరిస్తానని ప్రజలకు హామిచ్చారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల కన్వీనర్ బొమ్మన రవీంద్రనాథ్‌రెడ్డి, జడ్పిటిసి సుంకన్న, అల్లుగుండు శ్రీరామ్‌రెడ్డి, పుల్లగుమ్మి నాగార్జునరెడ్డి, బొమ్మిరెడ్డిపల్లె మధుసూదన్‌రెడ్డి, కొత్తూరు వెంకటేశ్వర్‌రెడ్డి, నర్సాపురం కృష్ణారెడ్డి, బోయినపల్లి నర్సింగ్ అశోక్‌కుమార్‌రెడ్డి, రత్నపల్లి రమణారెడ్డి, సిఎం మల్లికార్జున, పుల్లగుమ్మి గ్రామ నాయకుడు వెంకటేశ్వర్లు, యాదరాళ్ళ కృష్ణ, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వీరభద్రగౌడును కలిసిన ఆలూరు టిడిపి నాయకులు..

**ఆలూరు,మేజర్‌న్యూస్:** ఆలూరులో తెదేపా జెండా ఎగురవేస్తామని వచ్చే ఎన్నికల్లో బడుగు,బలహీన వర్గాల పార్టీ తెలుగుదేశం పార్టీని గెలిపించి చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేయడానికి కృషి చేస్తామన్నారు.ఆలూరు టిడిపి టికెట్ వీరభద్రగౌడుకు కేటాయించడంతో రాష్ట్ర బిసిసెల్ అధికార ప్రతినిధి మనేకుర్తి రాజశేఖర్,ఆలూరు మండల కన్వీనర్ అశోక్ యాదవ్,మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ రాంనాథ్ యాదవ్,నాయకుల యంకన్న,గోపాల్,రామకృష్ణలు కలిసి వారికి పూలమాల వేసి సత్కరించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో తెలుగుదేశంపార్టీ విజయం తథ్యమని వైసిపి నాయకులు పెన్సన్ అందించకుండా వైఎస్ జగన్ కుట్రలు పన్నారని ఉన్న డబ్బంతా కాంట్రాక్టర్లకు దోచిపెట్టారని అన్నారు.అందుకే ఖజానా కాళీచేసి అవ్వ,తాతలకు పెన్సన్ అందకుండా చేశారని వచ్చే ఎన్నికల్లో వైసిపికి బుద్ధి చెప్పాలని అన్నారు.కార్యక్రమంలో టిడిపి నాయకులు దేవేంద్ర,నాగరాజు,భాస్కర్,నరసప్ప,కుమార్‌లు పాల్గొన్నారు.


వీరభద్రగౌడుతో ఆలూరు టిడిపి నాయకులు,

# అల్లాదీవెనలు కాటసానిపై ఎల్లవేళలా ఉండాలి

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** అల్లాదీవెనలు కాటసాని రాంభూపాల్ రెడ్డి ఎల్లవేళలా ఉండాలని ముస్లిం మతపెద్దలు దీవించారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని హుసేనాపురం గ్రామంలో వైసీపీ నాయకులు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, నంద్యాల జిల్లా మైనార్టీ నాయకులు యూనిస్‌బాష, కర్నూలు జిల్లా మైనార్టీ నాయకులు ఇలియాజ్‌బాష హాజరయ్యారు. ముందుగా ఎమ్మెల్యేకు వైసీపీ నాయకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లింలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కర్నూలు మార్కెట్‌యార్డు చై ర్మన్ ప్రభాకర్‌రెడ్డి, మైనార్టీ నాయకులు లోటరీబాష, వైసీపీ నాయకులు వెంగన్న, నాగతిరుపాలు, మద్దయ్య, లక్ష్మికాంతరెడ్డి, మహేశ్వరరెడ్డి, నాగశేషులు,ఎంపిటిసి చాంద్‌బాషా, గోప మోహన్‌రెడ్డి, గోప రమణారెడ్డి, గుఱ్రాల చెన్నారెడ్డి, మాజీ ఎంపీటీసీ యువరాజు, ఉసేనాపురం గ్రామస్తులు, మైనార్టీలు పాల్గొన్నారు.


ఇఫ్తార్ విందులో పాల్గొన్న కాటసాని రాంభూపాల్‌రెడ్డి

# ఆలయ నిర్మాణానికి విరాళం


పుసులూరు గ్రామస్తులకు ఆలయ నిర్మాణానికి విరాళం అందజేస్తున్న దృశ్యం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్:** నంద్యాల మండలంలోని పుసులూరు గ్రామంలో ఎస్సీ కాలనీలో శ్రీవెంకటేశ్వరస్వామి గుడి నిర్మాణానికి తనవంతు సహాయంగా సీనియర్ న్యాయవాది ఆర్.కృష్ణారెడ్డి రూ.లక్ష విరాళాన్ని మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి సమక్షంలో పుసులూరు గ్రామస్తులకు అందజేశారు.

# 6న శ్రీకృష్ణ ఆలయ ప్రథమ వార్షికోత్సవం

**నంద్యాలకల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని పద్మావతినగర్‌లో ఉన్న శ్రీకృష్ణ దేవాలయ వార్షికోత్సవం నిర్వహిస్తున్నట్లు శ్రీకృష్ణభగవాన్ సేవా సమితి నిర్వాహకులు తెలిపారు. ఉదయం 6గంటల ఉంచి కలశపూజ, ధ్వజస్తంభం పూజ, హోమం అన్ని విగ్రహాలకు అభిషేకం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం 1గంటకు అల్పాహార ప్రసాద వితరణ ఉంటుందని, సాయంత్రం 6గంటలకు రుక్మిణి సత్యభామ సమేత శ్రీకృష్ణుల వారికి కల్యాణం ఆ తరువాత పల్లకీ సేవ, ప్రసాద వితరణకు ఏర్పాట్లు చేయడమైనదని తెలిపారు. భగవాన్ శ్రీకృష్ణుని కల్యాణంలో పాల్గొని ఆశీస్సులు పొందాలని తెలిపారు.

# వైయస్సార్ పార్టీ కార్యాలయం ప్రారంభం

**దేవనకొండ, మేజర్‌న్యూస్:** వైయస్సార్ పార్టీ దేవనకొండ మండల పార్టీ కార్యాలయాన్ని బుదవారం దేవనకొండ టర్నింగ్ నందు ఎంపి అభ్యర్థి బివై రామయ్య,సురేంధ్ర రెడ్డితో కలిసి ఆలూరు నియోజకవర్గ అభ్యర్థి విరుపాక్షి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని గ్రామాల కార్యకర్తలకు,నాయకులకు అందుబాటులో ఉండే విధంగా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగిందని రానున్న ఎన్నికలలో ఆలూరులో వైకాపా విజయంతో పాటు మా అధినేత జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి ఖావడం తధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ తపాలా శ్రీనివాసులు నాయుడు, దివాకర్ నాయుడు,లుముంబా,ప్రేమనాథ్ రెడ్డి,దనుంజయ, ఆనంద్,సోమిరెడ్డి, గుమ్మరాళ్ల స్వామి, ఆర్‌ఎంపి వెంకన్న తలారి రంగన్న, తదితరులు పాల్గొన్నారు.


పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న విరుపాక్షి

# టీడీపీలో ముఖ్య నాయకులు రాజీనామాకు సిద్ధం..?

- ★ వారిని కలవకపోవడం కారణమా..? నాయకుల మధ్య కుదరని సయోధ్య
- ★ హొళగుందలో వర్గపోరుతో అయోమయంలో కార్యకర్తలు
- ★ సమ్మేళన కార్యక్రమానికి కొంతమంది నాయకులు హాజరుకాని వైనం
- ★ వేర్వేరుగా కలిసిన విజయానికి సహకరించాలని కోరిన అభ్యర్థి వీరభద్రగౌడ
- ★ పార్టీ నుండి వలసలు మొదలు..

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** హొళగుంద మండలంలోని టీడీపీ ముఖ్య నాయకులు,సీనియర్ నాయకులు పార్టీకి రాజీనామా చెయడానికి సిద్ధమైనట్లు విశ్వసనీయ సమాచారం.మే 13వ తేదిన జరగబోయే సార్వత్రిక ఎన్నికలకు ఆలూరు స్థానం నుండి ఈ సారీ టీడీపీ అభ్యర్థిగా హొళగుంద మండలం బోమ్మగుండన హళ్లి (బిజీహళ్లి) గ్రామానికి చెందిన బి.వీరభద్రగౌడకు అధిష్టానం పార్టీ టికెట్ కల్పించింది.ఐదేళ్ళ పాటు పార్టీ తాలూక ఇన్‌చార్జ్‌గా వ్యవహరించిన కోట్ల సుజాతమ్మ,ఆదేవిధంగా వైకుంఠం మల్లికార్జున,మరో వ్యక్తి వైకుంఠం శివప్రసాద్ సతీమణి వైకుంఠం జ్యోతి టిడీపీ పార్టీ టికెట్ ఆశించినా..తీవ్ర స్థాయిలో పోటీ పడినా చివరికి అధిష్టానం బీసీ నాయకుడు అయినా వీరభద్రగౌడకు కల్పించడం జరగింది.పార్టీ అధిష్టానం టికెట్‌ను కల్పిస్తూ అందరిని కలుపుకని పోయి ఆలూరు స్థానంలో ఈ సారీ టీడీపీ జెండాను కచ్చితంగా ఎగరాలని గట్టిగా చెప్పినట్లు సమాచారం.ఈ నేపథ్యంలో బరిలో దిగినా పార్టీ అభ్యర్థి వీరభద్రగౌడ మండలంలో పర్యటించారు.రెండు సార్లు పార్టీ వర్గాలతో సమావేశం నిర్వహించారు.ఒక సారీ ఈడిగ గోవిందగౌడ్ రైస్ మిల్లులో, మంగళవారం మరోసారీ సిద్దేశ్వరస్వామి రైస్ మిల్లులో సమ్మేళన సమావేశం నిర్వహించారు.అయితే సమ్మేళన కార్యాక్రమానికి చాలా మంది పార్టీ నాయకులు,కార్యాకర్తలు డుమ్మ కొట్టారు.సమావేశం ముగిసిన తరవాత గోవిందగౌడ రైస్ మిల్లుకు వెళ్లి అక్కడ నాయకులను కలిశారు.విజయానికి కలిసి కట్టుగా కృషి చేయాలని కోరారు.మరో వర్గం నాయకులు మాత్రం ఆయన వచ్చేంత వరకు స్థానిక బస్టాండ్‌లో వేచి ఉన్నారు.దింతో ఒకే పార్టీలో వర్గపోరు మరోసారీ స్పష్టంగా కనబడింది.నాయకుల మధ్య సయోధ్య కుదరక పోవడంతో వర్గపోరు నెలకొందని చెప్పక తప్పదు.దింతో పార్టీలోగందరగోళం నెలకొంది.పార్టీ కార్యాకర్తలు ఆయోమయంలో స్థితిలో ఉన్నారు.ఆదేవిధంగా మండలంలోని కొంత మంది ముఖ్య నాయకులు సీనియర్ నాయకులను వీరభద్రగౌడ కలవడపోవడంతో టీడీపీకి రాజీనామ చేసి తటస్థుగా ఉంటున్నట్లు నాయకులు నిర్ణయం తీసుకున్నారని సమాచారం.అంతే కాకుండా పార్టీని వీడి పద్మశాలి సంఘం నాయకులు వైసీపీ అభ్యర్థి విరుపాక్షి సమీక్షంలో చేరారు.ప్రచార నిమిత్తంలో టీడీపీ నాయకులు విరుపాక్షి కలిసి పూలహారం వేసి ముచ్చటించినట్లు సమాచారం.అందరిని కలవకపోవడంతో పార్టీ నుండి వలసలు మెదలవుతున్నాయని స్పష్టమవుతుంది.స్వంత మండలంలోనే పార్టీ చుక్కెదురైయే పరిస్థితి ఏర్పడింది.వర్గాలతో నాయకుల మధ్య సఖ్యత లేకపోవడంతో తర్జన భర్జన పడే పరిస్థితి నెలకొంది.మండలంలోని కోట్ల వర్గం,వైకుఠం వర్గం నాయకులు,కార్యాకర్తలు ఉన్నారు.అన్ని వర్గాల వారు ఏకమై పార్టీ కోసం కృషి చేస్తే తప్పా అభ్యర్థి విజయం సాధిస్తారని పార్టీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి జగనన్న

జగన్ మామయ్యకు జిందాబాద్ అంటున్న చిన్నారులు


జగన్ మామయ్యకే మా తల్లిదండ్రుల ఓట్లు అంటున్న చిన్నారులు


ప్రచారంలో వైసిపి ఇంచార్జి విరుపాక్షి

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి ముఖ్యమంత్రి జగనన్న చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆలూరు వైసిపి ఇంచార్జి విరుపాక్షి అన్నారు.బుధవారం ఆలూరు నియోజకవర్గంలో పలు గ్రామాల్లో ఇంటింట ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతినెల ఒకటవతేది పెన్సన్ అందించే వాలంటీర్లను చంద్రబాబు తీయించారని నేడు మూడవతేది అయినా అవ్వ,తాతలకు పెన్సన్ అందడం లేదన్నారు.అలాగే నవరత్నాలతో పాటు 130 సంక్షేమ పథకాలను ప్రజలకు అందించారని అమ్మ ఒడి, ఆసరా,చేయూతతో పాటు టైలర్లకు,ఆటోవాలాలకు అందరికి సహకారం అందించారని అన్నారు.వచ్చే ఎన్నికల్లో పెత్తందార్లకు,పేదవారికి జరిగే యుద్ధం అని ఈ సమరానికి మేము సిద్ధం అని అన్నారు.ఆలూరు నియోజకవర్గంలో 2లక్షల మందికి సంక్షేమ పతకాలు అందించామని జగనన్న పార్టీలకు అతీతంగా పతకాలు ఇచ్చారని ఆరోగ్యశ్రీని 25లక్షలకు పెంచారని అన్నారు.ఆలూరు నియోజకవర్గంలో వైసిపి ప్రభంజనం సృష్టిస్తుందని ఇప్పటికే ఆరు మండలాల్లో ఇంటింట ప్రచారం నిర్వహించామని టిడిపి నాయకులు గ్రామాల్లో తిరగడానికి ముఖం లేదన్నారు.వైసిపి పార్టీ ప్రతి పేదవాడికి జగనన్న ఇంటిని స్థలంతోపాటు అందించిందని అన్నారు.రాష్ట్రంలో ఇళ్లు లేని నాయకుడు ఉండకూడదని అందరికి సెంటు ప్రకారం ఇల్లు నిర్మించి ఇచ్చారని అన్నారు.ప్రతి గ్రామంలో సచివాలయాలతో పాటు ఆర్‌బికె కేంద్రాలు నాడు నేడు ద్వారా పాఠశాలల అభివృద్ధితో పాటు ఆసుపత్రులు నిర్మించారని అన్నారు.ప్రచారంలో పిల్లలతో కలిసి జగన్ మామయ్యకు జిందాబాద్‌లు కొట్టించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు జనార్ధన్ నాయుడు,ఇషాక్,షఫివుల్లా, శేషప్ప, నాగరాజు, మల్లికార్జునలు పాల్గొన్నారు.

# టీడీపీ కుట్రతోనే పింఛన్‌దారులకు ఇబ్బంది

**- ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి**
**- వైసీపీలో చేరిన మైనారిటీ ప్రజలు**

**బండిఆత్మకూరురూరల్, మేజర్‌న్యూస్ :** టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు కుట్ర చేయడంతోనే పింఛన్ల పంపిణీకి వాలంటీర్లు దూరం అయ్యారని సకాలంలో అందాల్సిన పింఛన్లు అందక వృద్ధులు, వికలాంగులు పేద ప్రజలు తీవ్ర ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఏర్పడిందని శ్రీశైలం వైసీపీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. బుధవారం బండిఆత్మకూరు మండల వీవర్స్ కాలనీలో పార్టీ చేరికల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల మాజీ కమీషనర్ నిమ్మగడ్డ రమేష్‌తో వాలంటీర్లపై వరుసగా ఫిర్యాదులు చేసి ప్రజలకు ఇంటిదాకా అందాల్సిన ప్రభుత్వ కార్యక్రమాలకు దూరం చేశారు. ఇంటింటికి పింఛన్ల పంపిణీకి అవాంతరాలు సృష్టించారన్నారు. ఇంటి వద్దనే పింఛన్లు ఇచ్చే తమ ప్రభుత్వం ప్రజలకు అండగా నిలవగా ఇష్టానుసార ఆరోపణలతో ప్రజలు పింఛన్ల కోసం కార్యాలయాల చూట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. సంక్షేమాన్ని గడపగడపకు అందించిన తమ ప్రభుత్వం ప్రజల గుండెల్లో ఉందని మళ్ళీ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని నియోజకవర్గంలో ప్రజలందరికి తాను అండగా ఉంటానని ఎమ్మెల్యే శిల్పా భరోసా ఇచ్చారు. అనంతరం వీవర్స్ కాలనీకి చెందిన ఇండియన్ యూనియన్ ముస్లీం లీగ్ మాజీ నాయకులు బియ్యాగారి కరిముల్లా ఆధ్వర్యంలో మైనారిటీ నాయకులు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున వైసీపీ పార్టిలో చేరారు. మైనారిటీలకు అండగా ఉన్నేది వైసీపీ ప్రభుత్వమేనని, అధికారం కోసం బీజేపీతో చేతులు కలిపి మైనారిటీల మనోభావాలను వారి సంక్షేమాన్ని టీడీపీ తుంగలోకి తొక్కిందని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు.


ఎమ్మెల్యే సమక్షంలో వైసీపీలో చేరిన మైనారిటీ నాయకులు

**- రాజీనామా చేసిన నలుగురు వాలంటీర్లు**

బోధనం గ్రామానికి చెందిన నలుగురు వాలంటీర్లు తమ వాళంటీరు ఉద్యోగానికి రాజీనామ చేశారు. ఈ సందర్భంగా వాలంటీర్లు సురేష్, చంద్ర, చాంద్‌బాష, జ్యోతి తమ రాజీనామా పత్రాలను బండిఆత్మకూరు ఎంపీడీవో విజయరావుకు అందజేశారు. తాము జగనన్న కోసం పనిచేయాలని తిరిగి జగనన్న ముఖ్యమంత్రిని చేసుకోవాలనే ఉద్దేశ్యంతోనే రాజీనామా చేశామని అన్నారు. పింఛన్లు పంపిణీ చేయకుండా తమ మొబైల్ ఫోన్లను తిరిగి తీసుకున్నారని ప్రజలకు సేవ చేయడానికి దూరం చేశారని వారు వాపోయారు.


రాజీనామా పత్రాలను ఇస్తున్న వాలంటీర్లు

## నష్టపరిహారం ఇప్పించండి

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** మా పంటకు జరిగిన నష్టపరిహారాన్ని ఇప్పించండి అని హుసేనాపురం, ఉప్పలపాడు, ఉయ్యాలవాడ, కాల్వ, కొంతలపాడు గ్రామాల రైతులు అన్నారు. బుధవారం డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రీన్‌కో విండ్ పవర్ పెద్ద విద్యుత్ స్తంభాల తీగలు లాగడం కోసం పంట ఉన్న మా పొలాల్లో పనులు చేపట్టారన్నారు. తమకు నష్టపరిహారం ఇప్పిస్తామని విద్యుత్ సిబ్బంది చెప్పినా ఇంతవరకు నష్టపరిహారం అందలేదన్నారు. తమకు రావాల్సిన నష్టపరిహారాన్ని బినామీ పేర్లతో అకౌంట్‌లలో వేసుకున్నారని వాపోయారు. వెంటనే దీనిపై విచారణ చేసి మాకు న్యాయం చేయాలని డిప్యూటీ తహసీల్దార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో పక్కీరప్ప, వెంకటసుబ్బన్న, సాయిచరణ్, మధురెడ్డి, మనోహర్‌శర్మ, వెంకటేశ్వర్లు, మనోహర్, విజయరాముడు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

## ఎన్నికల ప్రచారం, హోర్డింగ్‌లకు అనుమతులు తప్పనిసరి

**– జేసీ నారపురెడ్డి మౌర్య**



మాట్లాడుతున్న జేసీ నారపురెడ్డి మౌర్య

**కర్నూలు, మేజర్‌న్యూస్(ప్రతినిధి):** టఎన్నికల ప్రచారానికి వాడే వాహనాలకు, హోర్డింగ్‌లకు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని పాణ్యం నియోజకవర్గ ఎలక్ట్రోల్ అధికారి, జేసీ నారపురెడ్డి మౌర్య అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో పాణ్యం నియోజకవర్గంకు చెందిన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో, సంబంధితాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ నిర్దేశించిన వాహనాల కంటే ఎక్కువ వాహనాలు వినియోగిస్తే వాటి ఖర్చులను సంబంధిత పార్టీలకు, అభ్యర్థుల ఖర్చులుగా లెక్కించడం జరుగుతుందన్నారు. అబ్సెంట్, షిఫ్టెడ్, డెత్ ఓటర్ల లిస్టులను తయారు చేసే సమయంలో బీఎల్‌వోలు, బీఎల్‌ఏ పార్టీల ఏజెంట్లతో వివరాలు సేకరించుకోవాలన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్లు ఫణికుమార్, జమానుల్లా, నటరాజ్, మునివేలు, పాణ్యం ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ సతీష్, ఆయా పార్టీ నాయకులు ఛత్రపతిరెడ్డి, సురేష్, చిరంజీవి పాల్గొన్నారు.

## మోడీ, అమిత్‌షా కుట్రలను దేశ ప్రజలు గమనిస్తున్నారు

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** మోడీ కాంగ్రెస్ పార్టీ ఆర్థిక మూలాలను దెబ్బ తీయడానికి ప్రయత్నిస్తున్నారని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బాబురావు అభిప్రాయపడ్డారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ మోడీ, అమిత్‌షా కుట్రలను దేశ ప్రజలు గమనిస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇలాంటి తాటాకు చప్పుళ్లకు భయపడదన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే దేశాభివృద్ధి సాధ్యమన్నారు. కోడుమూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మురళీకృష్ణ మాట్లాడుతూ కోడుమూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ఎప్పుడూ ఆదరణ ఉంటుందన్నారు. కోడుమూరు ప్రజలను తనను ఆదరిస్తారన్న నమ్మకం ఉందన్నారు. అనంతరం మురళీకృష్ణను సన్మానించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్, అనుబంధ సంఘాల నాయకులు ఉండవల్లి వెంకటన రామస్వామి, అనంతరత్నం, బతకన్న, సత్యనారాయణగుప్తా, లాజరస్, ప్రమీల, పసుపల ప్రతాప్‌రెడ్డి, లలిత, హైమావతి పాల్గొన్నారు.



మురళీకృష్ణను సన్మానిస్తున్న దృశ్యం

# ఏపీలో మార్పు కూటమితోనే సాధ్యం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కూటమిగా ఏర్పాటై రావాల్సిన నిధులు అభివృద్ధి కోసమే రాష్ట్రంలో కూటమిగా జతకట్టడం జరిగిందని నంద్యాల టీడీపీ అసెంబ్లీ అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. బుధవారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అభివృద్ధి పట్ల నిబద్ధత కలిగిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని రాష్ట్రంలో ఎన్డీయే కూటమి సంపద సృష్టించి ప్రతి ఆంధ్రునికి అండగా నిలుస్తుందన్నారు. రాష్ట్రంలో దళితులకు సరైన స్వేచ్ఛ లేదని ప్రభుత్వ అక్రమాలపై ప్రశ్నిస్తే దాడులు చేస్తున్నారని కేసులు పెడుతున్నారన్నారు. గత ఐదేళ్లల్లో దళితులపై 6వేల కేసులకు పైగా పెట్టారని 188మంది దళితుల హత్యకు గురయ్యారన్నారు. కాని ముఖ్యమంత్రి పదవిలో ఉండి జగన్‌రెడ్డి ఏ ఒక్క ఘటనపై కూడా స్పందించలేదని వైసీపీ ఎమ్మెల్సీ దళితుడిని చంపి అతని మృతదేహాన్ని డోర్ డెలివరీ చేసినప్పుడు ఈ సిగ్గులేని ముఖ్యమంత్రి దానిపై కూడా స్పందించలేదన్నారు. జగన్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు ఏడుసార్లు విద్యుత్ చార్జీలు పెంచారని మా కూటమి అధికారంలోకి రాగానే కరెంట్ చార్జీలు పెంచమని హామీ ఇస్తున్నామన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత పేదలకు అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తామని నాసిరకం మద్యాన్ని నిర్మూలిస్తామని, ఏపీని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చే బాధ్యత తెలుగుదేశం పార్టీ తీసుకుంటుందన్నారు. ఆర్థిక పరిమితులు ఉన్నప్పటికీ మేము అనేక నీటి పారుదల తాగునీటి ప్రాజెక్టులు ప్రారంభించామని రాష్ట్ర విభజన తరువాత 2014 ఎన్నికల్లో గెలిచిన తరువా ఆర్థిక అవరోధాలు ఉన్నప్పటికీ ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సాధించామన్నారు. యువతకు 20లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి కింద రూ.3వేలు, తల్లికి వందనం పథకం కింద విద్యార్థులకు రూ.15వేలు, అన్నదాత పథకం ద్వారా రైతులకు రూ.20వేలు అందజేస్తామన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ నంద్యాల మండల కన్వీనర్ విశ్వనాథరెడ్డి, పుసులూరు గోపాల్‌రెడ్డి, జనసేన, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎన్ఎండి ఫరూక్

## ఇఫ్తార్ విందులో ఆదిమూలపు సతీష్



ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఆదిమూలపు సతీష్

**కర్నూలురూరల్, మేజర్‌న్యూస్:** కర్నూలు 39వవార్డు కార్పొరేటర్ సాంబశివరావు, 40వవార్డు కార్పొరేటర్ విక్రమ సింహారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం 38వవార్డు గీతా ముఖర్జీ నగర్‌లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, కోడుమూరు నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సతీష్ హాజరయ్యారు. ఈస సందర్భంగా వారు మాట్లాడుతూ ఇఫ్తార్ విందుల ద్వారా పరస్పర ప్రేమ, సోదరభావం పెంపొందుతాయన్నారు. అక్కడున్న ముస్లింలకు ముందస్తు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ జగన్, కిరణ్‌కుమార్, రాము, అపోలో శేఖర్, మహిళా నాయకురాలు ఖాజాబీ, గిరిప్రసాద్, మధు, అబ్దుల్లా, ఈర్షద్, నజీర్, సద్దాం, మహేంద్ర, ఖాదర్, వెంకటేష్ పాల్గొన్నారు.

## రాజీనామాలు చేసిన నన్నూరు, మీదివేముల గ్రామ వాలంటీర్లు

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** ఓర్వకల్లు మండల పరిధిలోని నన్నూరు గ్రామానికి చెందిన మూడు సచివాలయాల నుంచి 56 మంది, మీదివేముల గ్రామానికి చెందిన 11 మంది వాలంటీర్లు మూకుమ్మడిగా రాజీనామా చేసి సంబంధిత మండల అభివృద్ధి అధికారికి రాజీనామా పత్రాలను అందజేశారు. జగన్‌ప్రభుత్వంలో పేదలకు సంక్షేమ పథకాలు అందించడంలో తాము ఐదేళ్లు పనిచేశామన్నారు. తిరిగి జగన్‌ను ముఖ్యమంత్రిని చేయడానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. మాకు వాలంటీర్లుగా అవకాశం కల్పించిన పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, కర్నూలు మార్కెట్‌యార్డు చైర్మన్ మీదివేముల ప్రభాకర్‌రెడ్డి, వైసీపీ మండల అధ్యక్షుడు శ్రీరెడ్డి చెన్నారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



రాజీనామా పత్రాలు అందజేస్తున్న దృశ్యం

## పోలింగ్ కేంద్రాలను ఆర్డీవో పరిశీలన

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని మామిళ్ళకుంట్ల, కోతికొండ, పెండేకల్లు గ్రామాల్లోని పోలింగ్‌కేంద్రాలను బుధవారం పత్తికొండ ఆర్డీవో, ఎన్నికల రిటర్నింగ్ అధికారి రామలక్ష్మి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలింగ్ రోజున ప్రతి ఒక్కరూ ఓటు వినియోగించుకునే విధంగా పోలింగ్‌కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గ్రామస్తులందరూ తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ షర్మిల, ఆర్ఐ సుధాకర్‌రెడ్డి, వీఆర్వోలు రహిమాన్, కాశీరంగస్వామి, వెంకటరాముడు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రాజేష్, ఆర్డీవో ఆఫీస్ సీవో రవి పాల్గొన్నారు.

## కేంద్ర మాజీ మంత్రివర్యులకు రేకులకు, పప్ షీట్ రేకులకు తేడా తెలియదా

- రాష్ట్ర గిడ్డంగుల శాఖ డైరెక్టర్
- ఆర్థికమంత్రిని రేకులమంత్రి అని విమర్శించడం మీ స్థాయికి తగునా
- యూరోపియన్ శైలి నిర్మాణాలపై మీకు అవగాహన ఉందా



**బేతంచెర్ల, మేజర్‌న్యూస్ :** కేంద్రమాజి మంత్రి వర్యులు డోన్ టిడిపి నియోజకవర్గ అభ్యర్థి కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి రాష్ట్ర ఆర్థికమంత్రిని రేకుల మంత్రి అని సంబోధించడం మీ స్థాయికి తగదని రాష్ట్ర గిడ్డంగుల శాఖ డైరెక్టర్ బాబురెడ్డి, ఉర్దూ అకాడమీ డైరెక్టర్ మూర్తుజావలి, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ మురళీకృష్ణ, బిసి నాయకులు గుని నాగరాజులు అన్నారు. బుధవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో ఎంపిపి బుగ్గన నాగభూషణరెడ్డి, కన్వీనర్ తిరుమలేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ ఈనెల 1న ముద్దవరం గ్రామంలో డోన్ టిడిపి అభ్యర్థి కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి రేకుల మంత్రిని చిత్తుచిత్తుగా ఓడించాలని సంబోధించడం సబబు కాదని అన్నారు. కేంద్ర మంత్రిగా పనిచేసిన మీకు పప్ షీట్ రేకులకు, మామూలు రేకులకు తేడా తెలియదా తెలియకపోతే తెలుసుకొని మాట్లాడాలని అన్నారు. విదేశాలలో పలు యూనివర్సిటీలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అవగాహన చేసుకొని ఇంజనీర్ల బృందంతో చర్చించి బేతంచర్లలో ఐటిఐ, పాలిటెక్నిక్, గురుకుల పాఠశాల, ఎం.ఎస్.ఎం.ఈ, డోన్,ప్యాపిలి మండలాల్లో పలు అభివృద్ధి పనులలో పప్ షీట్ రేకులను వినియోగించారని, రాష్ట్రంలో ఎక్కడ లేని విదంగా నియోజకవర్గంలో నిర్మాణాలు చేపట్టి రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచారని అన్నారు. డోన్ నియోజకవర్గాన్ని కోట్ల, కె.ఇ కుటుంబాలు సుమారు 40 ఏళ్ళు పాలించిన పుటికి వారు చేయలేని అభివృద్ధి మంత్రి బుగ్గన కేవలం ఐదు ఏళ్ళలో సుమారు రూ. 2500 కోట్లు నిధులు వెచ్చించి నియోజకవర్గంలోని ప్రతి మారుమూల పల్లెకు బిటి రోడ్లు నిర్మాణం, విద్య, వైద్యం, దేవాలయాలు, సాంకేతిక విద్య సంస్థలు, గ్రామాలను ఆదర్శ గ్రామలుగా తీర్చిదిద్దిన ఘనత మంత్రి బుగ్గనదేనని అన్నారు. ప్రస్తుత ఎన్నికల్లో మేము వేసిన రోడ్లపై వెళ్తూ మమ్మలి విమర్శించడం తగదని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విదంగా రూ.650 కోట్లతో జాతీయ రహదారి నిర్మాణం, ఎత్తిపోతల పతకం ద్వారా 70 చెరువులకు సాగునీరు ,గోరుకల్లు రిజర్వాయర్ నుండి రూ.351 కోట్లతో నియోజకవర్గాల్లో శాశ్వత ప్రాతిపదికన ప్రతి ఇంటికి శుద్ధమైన నీరు అందించటానికి చర్యలు చేపట్టిన ఘనత మంత్రిదేనని అన్నారు. ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పెద్దాయనగా పిలువబడే కోట్ల విజయభాస్కర్ రెడ్డి డోన్ నియోజకవర్గాన్ని ఏమి అభివృద్ధి చేశారని,అదేవిధంగా కోట్ల, కె.ఇ కుటుంబాలు 40 ఏళ్ళ పాలించి, వారు అభివృద్ధి చెందారు తప్ప నియోజకవర్గ అభివృద్ధి శూన్యమని విమర్శించారు. గతంలో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు సోనియాగాంధీ బర్త్ డే గిఫ్ట్ గా ఆంధ్ర రాష్ట్రాన్ని రెండు ముక్కలుగా విభజిస్తుంటే ఎంపీగా, కేంద్రమంత్రిగా ఉండి రాష్ట్ర ప్రయోజనాలను ప్రశ్నించకుండా నిస్సహాయునిగా ఉండిన ఘనత తమకే దక్కుతుందని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ నిరంతరం కష్టపడుతూ, కరోన సమయంలో కూడా ప్రజలకు సంక్షేమ పతకాలు అందించి, నియోజకవర్గన్ని మోడల్ నియోజకవర్గంగా అభివృద్ధి చేస్తుంటే ఓర్వలేక విమర్శలు చేయడం తగదని అన్నారు. అభివృద్ధిపై మేము చర్చకు సిద్ధం మీరు సిద్ధమా అని సవాలు విసిరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎద్దుల సురేంద్రనాథ్‌రెడ్డి, ఇబ్రహీం, చందాని బాషా తదితరులు పాల్గొన్నారు.

సూర్య
గురువారం | 04 ఏప్రిల్ 2024

# 5వతేదీ లోపు పెన్షన్ల పంపిణీ పూర్తి చేయండి

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** ఏప్రిల్ 5వతేదీలోపు పెన్షన్ల పంపిణీ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి.సృజన ఆదేశించారు. బుధవారం పెన్షన్ల పంపిణీపై మండల స్పెషలాఫీసర్లు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవో కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. విభిన్న ప్రతిభావంతులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, మంచానికే పరిమితైన వారు, నడవలేక వీల్‌చైర్స్‌లో ఉన్నవారు, సైనిక సంక్షేమ పెన్షన్ పొందుతున్న వృద్ధ మహిళలకు ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ పంపిణీ చేయాలన్నారు. సచివాలయాల్లో పె న్షన్ పంపిణీ సందర్భంగా షామియనా, తాగునీరు, కుర్చీలను ఏర్పాటు చేయాలన్నారు. పెన్షన్ పంపిణీ గురించి గంట గంటకు స్టేటస్ రిపోర్టనుల మానిటర్ చేస్తూ ఉండాలని జడ్పీ సీఈవోను ఆదేశించారు. ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో మున్సిపల్ కమిషనర్ భార్గవతేజ, జడ్పీ సీఈవో నాసరెడ్డి, డీపీవో నాగరాజునాయుడు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్ జి.సృజన

## వైసీపీ కార్పొరేటర్లు, నాయకుల పై
# చేయి చేసుకోవడం సరైంది కాదు

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** కర్నూలు నియోజకవర్గంలోని వైసీపీ కార్పొరేటర్లు, నాయకులను కౌన్సిలింగ్ కోసం పోలీసుస్టేషన్‌కు పిలిపించి వారిపై ఎటువంటి ఆధారాలు లేకుండా విచక్షణ రహితంగా చేయి చేసుకోవడం సరైంది కాదని కర్నూలు నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎ.ఎండి.ఇంతియాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డిలతో కలిసి ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతూ పోలీసుల వైఖరిని ఖండిస్తున్నారు. ఇలాంటి చర్యలు సబబు కాదన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎ.ఎండి.ఇంతియాజ్

# నారా భువనేశ్వరి పర్యటనను విజయవంతం చేద్దాం

**– డోన్ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి**



**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** డోన్ నియోజకవర్గం బేతంచెర్ల మండలంలోని హెచ్.కొట్టాల, గోరుమానుకొండ గ్రామాల్లో నిజం గెలవాలి కార్యక్రమంలో పాల్గొనే వస్తున్న టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి పర్యటనను విజయవంతం చేద్దామని టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు, డోన్ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. నారా భువనేశ్వరి గురువారం సాయంత్రం 3.40గంటలకు బేతంచెర్ల మండలం హెచ్.కొట్టాల గ్రామంలో 4.25గంటలకు గోరుమానుకొండలో పువ్వాడ నాగేశ్వరరావు, తుపాకుల వెంకటేశ్వర్లు కుటుంబాలను పరామర్శిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన టీడీపీ, అనుబంధ విభాలు, కాఇర్మక సంఘాలు, తెలుగు మహిళ, తెలుగు యువత నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును జీర్ణించుకోలేక మృతిచెందిన వారి కుటుంబాలను పరామర్శించడానికి నారా భువనేశ్వరి వస్తున్నట్లు తెలిపారు.

# నంద్యాలకు ఫరూక్ చేసింది శూన్యం..


జ్ఞానాపురంలో ప్రచారం నిర్వహిస్తున్న శిల్పా రవి ప్రచారం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని ఎంఎస్ నగర్ 30వ వార్డులో ఎంఎస్ నగర్‌లో కౌన్సిలర్ లక్ష్మీదేవి, వార్డు ఇన్‌చరార్జి రామచంద్రుడు ఆధ్వర్యంలో వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే శిల్పా రవి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శిల్పా సహకారం ద్వారా పేద ప్రజలకు 10శాతం డిస్కౌంట్ ఇస్తుంటే టీడీపీ నాయకులు కడుపు మంటతో వాటిపై కూడా కేసులు పెట్టారు. అమృత్ స్కీం ద్వారా వెలుగోడు నుండి రూ.158 కోట్లతో పూర్తి చేసి ప్రజలకు మంచినీటిని అందించామన్నారు. మెడికల్ విద్యార్థుల కోసం రూ. 500కోట్లతో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేశామన్నారు. జగన్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి అందించిన ఘనత జగన్‌రెడ్డిది అన్నారు. సునీత, శశికళారెడ్డి, వైస్ చైర్మనగంగిశెట్టిశ్రీధర్,పాంషావలి, పాల్గొన్నారు.

**జ్ఞానాపురంలో ప్రచారం :** నంద్యాల మున్సిపల్ పరిధిలోని 33వ వార్డు జ్ఞానాపురంలో వార్డు కౌన్సిలర్ ఎద్దు మనోరంజని, ఆర్డు ఇన్‌చార్జి ఎద్దు రవికుమార్ ఆధ్వర్యంలో వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే శిల్పా రవి మాట్లాడుతూ 14సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉండి రాష్ట్ర ప్రజలకు ఏమ చేశావని ఒక్కసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి చేసిన వాటిలో పదిశాతం కూడా చేయలేకపోయావని అన్నారు. తెలుగుదేశం నాయకులు ఎన్నికల సమయంలో తప్పుడు వాగ్దానాలు చేసి ఓట్లు వేయించుకున్న తరువాత వారిచ్చిన మేనిఫెస్టోను పక్కడ పడేయడం తప్పప ప్రజలకు ఒక మంచి చేసిన పాపాన పోలేదన్నారు. సునీత, శశికళారెడ్డి, వైస్ చైర్మన్లు శ్రీధర్, పాంషావలి, సచివాలయాల కన్వీనర్ దాల్‌మిల్ అమీర్, వార్డు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మా క్యాడర్‌ను ఇబ్బంది పెడితే వదిలేదిలేదు: టీజీ భరత్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** తమ పార్టీ నేతలను కొట్టి సీఐ ఆదినారాయణరెడ్డి, ఇందులో భాగమైన కానిస్టేబుళ్లు మురళి, సాదిక్‌లపై వెంటనే చర్యలు తీసుకోవాలని కర్నూలు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి టీజీ భరత్ డిమాండ్ చేశారు. నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, జనసేన అసెంబ్లీ ఇన్‌చార్జి అర్షద్, బాధితులతో కలిసి జిల్లా ఎస్పీని కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మీడియాలతో మాట్లాడుతూ మంగళవారం సాయంత్రం వన్‌టౌన్ పోలీసుస్టేషన్‌నుంచి ఫోన్ చేసి పీస్ మీటింగ్‌కు రావాలంటూ 8వవార్డు టీడీపీ కార్పొరేటర్ పరమేష్ తోపాటు సీనియర్ నాయకులు శేషగిరిశెట్టి, శ్రీకాంత్‌లను పిలిపించార న్నారు. అక్కడి నుంచి జగన్నాథట్టుపై ఉన్న డీటీసీకి తీసుకెళ్లి బూతులు మాట్లాడుతూ ఇష్టానుసారంగా కొట్టారన్నారు. వీరిపై ఎలాంటి కేసులు లేవన్నారు. తెలుగుదేశం పార్టీకి ప్రజల్లో మద్దతు పెరు గుతుందన్న ఉద్దేశ్యంతోనే కావాలని టార్గెట్ చేసి వీరిని కొట్టారన్నారు. ఏ తప్పు చేయనివాళ్లను కొట్టాలని రాజ్యాంగంలో రాసి ఉందా అని ప్రశ్నించారు. ఈ విషయంపై తమకు న్యాయం జరగని పక్షంలో ఎలక్షన్ కమిషన్ తో పాటు హైకోర్టును ఆశ్రయిస్తామని తెలిపారు. ప్రజా సేవ చేస్తున్న తమ పార్టీ నాయకులను, కార్యకర్తలను వేధిస్తే ఊరుకోమన్నారు. జనసేన ఇన్‌చార్జి అర్షత్ మాట్లాడుతూ టీడీపీ నేతలపై దాడి జరిగిన రోజును కర్నూలు నియోజకవర్గ చరిత్రలో చీకటి రోజుగా అభివర్ణించారు. అనంతరం కార్పొరేటర్ పరమేష్, శేషగిరిశెట్టి మాట్లాడుతూ తమపై ఎలాంటి కేసులు లేవని, బతిమాలినా వినకుండా కొట్టారన్నారు. ప్రజాప్రతినిధులమైన తమనే కొడితే ఇక ప్రజలను ఎవరు కాపాడతారన్నారు. టీడీపీలో చురుకుగా పనిచేస్తున్నందుకే తమను టార్గెట్ చసి కొట్టారన్నారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.


మాట్లాడుతున్న టీజీ భరత్

# ఉమ్మడి పొత్తు ధర్మం పాటించాలి

- **టీడీపీ – బీజేపీ సమన్వయ సమావేశం పై చర్చ**
- **నంద్యాల పార్లమెంట్ కో ఆర్డినేటర్‌ను కలసిన తులసిరెడ్డి**
- **సాయంత్రం మధును కలసిన ఫిరోజ్**

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం, బీజేపీ , జనసేన పార్టీలు ఉమ్మడి పొత్తుతో పోటీ చేస్తున్నాయని పొత్తు ధర్మం పాటించాలని నంద్యాల పార్లమెంట్ కో ఆర్డినేటర్ అభిరుచి మధు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తాతిరెడ్డి తులసిరెడ్డిని కోరారు. టీడీపీ, బీజేపీ సమన్వయ సమావేశం పై బుధవారం అభిరుచి మధును తాతిరెడ్డి తులసిరెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. మధ్యాహ్నం గోస్పాడు టీడీపీ నేత జున్ను శ్రీనివాస రెడ్డి కలిశారు. సాయంత్రం నంద్యాల పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి, ఫరూక్ తనయుడు ఎన్ఎండి ఫిరోజ్ మధును కలసి ఎన్నికల ప్రచారంపై చర్చించారు. ఉమ్మడి పొత్తు ధర్మాన్ని పాటించాలని కోరిన అభిరుచి మధు టీడీపీ కార్యాలయంలో టీడీపీ కార్యాలయంలో మోడి ఫోటోతోపాటు భారతీయ జనతా పార్టీ గుర్తు అయిన కమలాన్ని ఉమ్మడి పొత్తు చిహ్నంలో చేర్చాలని కోరారు. తాతిరెడ్డి తులసిరెడ్డి సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి అన్ని విషయాలను చర్చిద్దామని మధును కోరినట్లు తెలుస్తోంది. పార్టీ అభ్యర్థి కార్యాలయానికి వచ్చి ఆహ్వానించాలని అభిరుచి మధు కోరినట్లు తెలుస్తోంది. ఎన్నికల ప్రచారంలో బీజేపీ నేతలకు సముచిత స్థానం కల్పించాలని టీడీపీ సమన్వయ నేతలకు స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. పొత్తులో భాగంగా పొత్తు పార్టీలు పోటీ చేసే నియోజకవర్గాల్లో బీజేపీకి గౌరవం లభిస్తేనే ఎన్నికల ప్రచారానికి వెళ్ళాలని బీజేపీ అధిష్టానం స్పష్టం చేసిన విషయాన్ని టీడీపీ నేతల ముందు ఉంచినట్లు తెలుస్తోంది. పొత్తు ధర్మం పాటించని పక్షంలో బీజేపీ రాబోయే రోజుల్లో నంద్యాల పార్లమెంట్‌లో ఒంటరిగా ప్రచారం చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు అభిరుచి మధు తేల్చి చెప్పినట్లు తెలుస్తోంది. పార్టీతో పాటు శాఖలు, కార్యకర్తల నిర్ణయానికి అధిష్టానం పెద్ద పీట వేస్తుందని ఆ వైపుగా వస్తే కలసి ఎన్నికల ప్రచారానికి సిద్ధంగా ఉన్నట్లు టీడీపీ నేతలకు ఆయన చెప్పినట్లు తెలుస్తోంది. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు కశెట్టి చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.


అభిరుచి మధుతో సమావేశమైన తాతిరెడ్డి తులసిరెడ్డి

# ఎస్పీ ఆధ్వర్యంలో బనగానపల్లెలో పోలీస్ కవాతు

**బనగానపల్లె,మేజర్ న్యూస్ :** నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి, డోన్ డి.ఎస్.పి ఓ. శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో రాబోయే అసెంబ్లీ ఎలక్షన్ల దృశ్య బనగానపల్లి నియోజకవర్గానికి సంబంధించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా బుధవారం బనగానపల్లె పి ఎస్ పరిధిలోని (జి. ఎమ్.సర్కిల్, ఆస్థానం, పాతబస్టాండ్, పాత బస్ స్టాండ్, మార్కెట్) ఏరియాలలో కవాతు నిర్వహించి, ప్రజలకు ఎన్నికల గురించి అవగాహన కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బనగానపల్లి సి.ఐ సుబ్బారావు, బనగానపల్లి రూరల్ ,ఎస్సైతిరుపాలు,బనగానపల్లె యూపిఎస్ సిబ్బంది అసిస్టెంట్ కమాండేట్ విక్రమ్ కుమార్ వారి బి. ఎస్. ప్ సిబ్బందితో మొత్తం 50 మంది సిబ్బంది పాల్గొన్నారు.


కవాతు నిర్వహిస్తున్న జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి

## టీడీపీ నాయకులను
# ఎందుకు కొట్టారు..?

**– కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షుడు బీటీనాయుడు**

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:**

ఎటువంటి తప్పు చేయని టీడీపీ నాయకులను పోలీసులు ఎందుకు కొట్టారని కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షుడు బీటీనాయుడు ప్రశ్నించారు. బుధవారం నగరంలోని టీడీపీ జిల్లా కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడారు. టీడీపీ నాయకులను కొట్టిన పోలీసులపై ప్రైవేటు కేసు వేస్తామన్నారు. అలాగే పోలీసు ఉన్నతాధికారులకు, ఎలక్షన్ కమిటీని ఫిర్యాదు చేస్తామన్నారు. టీడీపీకి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేకనే నేతలను కొట్టారని ఆరోపించారు. పోలీసు అధికారులు కూడా ఎన్నికల కోడ్ అమలులో ఉందన్న విషయాన్ని విస్మరించవద్దన్నారు.

# నిజం గెలవాలి పర్యటనను విజయవంతం చేయండి

**– మాజీ మంత్రి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్**


మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** రాష్ట్ర వ్యాప్తంగా నారా భువనేశ్వరి గారు చేపట్టిన నిజం గెలవాలి కార్యక్రమం నంద్యాలకు విచ్చేస్తున్న తరుణంలో నిజం గెలవాలి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ మంత్రి, టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ కోరారు. ఈ సందర్భంగా టీడీపీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ నారా భువనేశ్వరి 3 నెల 4 రాత్రి ఎస్ఎన్ పంక్షన్ హాల్ నందు బస చేస్తారని, అనంతరం 5వ తేదీ ఉదయం 10 గంటలకు ఎస్ఎన్ పంక్షన్ హాల్ నుంచి బయలుదేరి 34వ వార్డు వెంకటాచలం కాలనీకి చేరుకొని చంద్రబాబు నాయుడు అరెస్ట్ అయ్యారనే వార్త విని మరణించిన వారి కుటుంబాన్ని పరా మర్శిస్తారని అక్కడి నుంచి ఉదయం 11 గంటలకు 13వ వార్డుకు చేరుకొని అక్కడ చంద్రబాబు నాయుడు అరెస్ట్ అయ్యారని వార్త విని మరణించిన వారి కుటుంబాన్ని పరామర్శిస్తారన్నారు. అలాగే 11. 45 మహానందికి బయలుదేరుతారని, అనంతరం 6వ తేదీ ఉదయం 10 గంటలకు ఎస్ఎన్ పంక్షన్ హాల్‌లో మహిళలతో ముఖాముఖి ఉంటుందని అనంతరం పాణ్యం బయలు దేరుతారన్నారు. కావున ప్రజలందరూ ఈ యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.